

# విజయదశమి

# విజయదశమి శరన్నవరాత్ర దుర్గాదేవీ పూజా విధానం

## విజయదశమి విశిష్టత

దసరా లేదా విజయ దశమి అనేది నవరాత్రి పండుగలో పదవ రోజు దేవదానవులు పాలసముద్రాన్ని మధించినప్పుడు ఈ రోజునే అమృతం ఉద్భవించిందని ఇతిహాసాలు చెబుతున్నాయి. ఈ సమయం సర్వకార్యసాధకమైనదిగా పరిగణించబడుతుంది. ఇది శ్రవణా నక్షత్రంతో కలిసినప్పుడు ప్రత్యేకంగా విజయదశమి అని పిలుస్తారు.

## విజయదశమి పూజా విధానం

1. ఉదయం 5 గంటలకు లేచి శుచిగా తలస్నానం చేయాలి.
2. ఎర్రటి వస్త్రాలు ధరించాలి.
3. పూజామందిరం, ఇంటిని శుభ్రం చేసి, గడపకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి రంగురంగుల ముగ్గులు వేయాలి.
4. రాజరాజేశ్వరి, దుర్గాదేవి ప్రతిమలను నల్లకలువలు, ఎర్రటి పుష్పాలతో అలంకరించాలి.
5. నైవేద్యానికి పొంగలి, పులిహోర తయారుచేయాలి.
6. 9 వత్తులతో కూడిన నువ్వుల దీపాన్ని సిద్ధం చేయాలి.

## పూజా క్రమం

- రాజరాజేశ్వరి అష్టకం, మహిషాసుర సంహారిణి అష్టకాన్ని పఠించాలి.
- వీలు లేకపోతే 'శ్రీ మాత్రే నమః' మంత్రాన్ని 108 సార్లు జపించి, కర్పూర హారతులు సమర్పించాలి.

## ఆలయాల ప్రత్యేక పూజలు

- విజయదశమి నాడు ఆలయాల్లో రాజరాజేశ్వరి అష్టోత్తర పూజ, లలితసహస్రనామం, కోటికుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.
- ముత్తైదువులకు తాంబూలంతో పాటు రాజరాజేశ్వరి నిత్యపూజ, దేవి భక్తి మాల వంటి పుస్తకాలను ఇవ్వడం దీర్ఘ సుమంగళీ యోగానికి మార్గం.

ఈ విధంగా విజయదశమి పూజలు జరుపుకోవడం ద్వారా సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయని పండితులు చెబుతున్నారు.

## శరన్నవరాత్ర దుర్గాదేవీ పూజా విధానం

### ప్రారంభం - గణేశ ప్రార్థన

శుక్లామ్బరధరమ్ విష్ణుమ్ శశి వర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయెత్ సర్వ విఘ్నోప శాంతాయే

### దీప ప్రజ్వలన

దీపత్వమ్ బ్రహ్మ రూపేసి జ్యోతిషాం ప్రభురవనయహ్
సౌభాగ్యం దేహి పుత్రాన్‌చ సర్వాన్ కామాన్‌శ్చ దేహిమ్

దీపమును వెలిగించి దీపపు కున్దిని కుంకుమ అక్షంతాలతో అలంకరింపవలెను

శ్లో : అగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం
కురుఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్

(గంటను మ్రోగించవలెను)

### ఆచమనం

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా

(అని మూడుసార్లు ఆచమనం చేయాలి)

ఓం గోవిందాయ నమః,విష్ణవే నమః,

మధుసూదనాయ నమః,త్రివిక్రమాయ నమః,

వామనాయ నమః,శ్రీధరాయ నమః,

ఋషీకేశాయ నమః, పద్మనాభాయ నమః,
దామోదరాయ నమః, సంకర్షణాయ నమః,
వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః,
అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః,
అధోక్షజాయ నమః, నారసింహాయ నమః,
అచ్యుతాయ నమః, జనార్ధనాయ నమః,
ఉపేంద్రాయ నమః, హరయే నమః,
శ్రీ కృష్ణాయ నమః

ఉత్తిష్ఠంతు భూతపిశాచా ఏతే భూమిభారకాః
ఏతేషా మవిరోధేనా బ్రహ్మకర్మ సమారభే ||

(ప్రాణాయామం చేసి అక్షతలు వెనుకకు వేసుకొనవలెను.)

**ప్రాణాయామము**

(కుడిచేతితో ముక్కుపట్టుకొని యీ మంత్రమును ముమ్మారు చెప్పవలెను)

ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఓం అపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్

**ఏ రోజు తిథి ఆ రోజు చెప్పుకొనవలెను.**

ఓం మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ మహా లక్ష్మి ప్రీత్యర్థం శుభే శోభ్నే ముహూర్తే శ్రీ మహావిష్ణోరాజ్ఞాయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే "జంబూద్వీపే" "భరతవర్షే, భరతఖండే" (మీరు ఉన్న దేశము పేరు చెప్పండి) మేరోర్దక్షిణదిగ్భాగే, శ్రీశైలశ్య ఈశాన్య (మీరు ఉన్న దిక్కును చప్పండి) ప్రదేశేకృష్ణ/గంగా/గోదావర్యోర్మధ్యదేశే (మీరు ఉన్న ఊరికి ఉత్తర దక్షిణములలో ఉన్న నదుల పేర్లు చెప్పండి) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమాన ______ సంవత్సరే (ప్రస్తుత సంవత్సరం) దక్షిన ఆయనే (ఉత్తర/ దక్షిన) శరత్ ఋతౌ (ప్రస్తుత

ఋతువు) ఆశ్వీయుజ మాసే (ప్రస్తుత మాసము) శుక్ల పక్షే (ప్రస్తుత పక్షము) (ఈరోజు తిథి) దశమి తిథౌ (ఈరోజు వారము) స్థిర వాసరే (ఈరోజు నక్షత్రము) శ్రవణానక్షత్రే శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే. ఏవంగుణ విశేషణ విషిష్ఠాయాం, శుభతిథౌ,శ్రీమాన్ (మీ గొత్రము) గోత్రస్య (మీ పూర్తి పేరు) నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ,ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం ధన,కనక,వస్తు వాహనాది సమృద్ధ్యర్థం పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం, సర్వాపదా నివారణార్థం,సకలకార్యవిఘ్న నివారణార్థం,సత్సంతాన సిద్యర్థం,పుత్రపుత్రికా నాంసర్వతో ముఖాభివృద్యర్థం,ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం,సర్వదేవతా స్వరూపిణీ శ్రీ దుర్గాంబికా ప్రీత్యర్థం యావద్భక్తి ద్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

(అక్షతలు నీళ్ళుతో పళ్ళెములో వదలవలెను.) తదంగత్వేన కలశారాధనం కరిష్యే

**కలశారాధన**

శ్లో : కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః
మూలే తత్రోస్థితోబ్రహ్మ మధ్యేమాతృగణా స్మృతాః
కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుందరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

(కలశపాత్రకు గంధము,కుంకుమబొట్లు పెట్టి పుష్పాక్షతలతో అలంకరింపవలెను.కలశపాత్రపై కుడిఅరచేయినుంచి ఈ క్రిందిమంత్రము చదువవలెను.)

శ్లో : గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు
ఆయాంతు దేవపూజార్థం – మమ దురితక్షయకారకాః

కలశోదకేన పూజాద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య(కలశములోని జలమును పుష్పముతో దేవునిపైనా పూజాద్రవ్యములపైన, తమపైన జల్లుకొనవలెను.)

తదుపరి పసుపు వినాయకునిపై జలము జల్లుచు ఈ క్రింది మంత్రము చదువవలెను.

## పసుపు వినాయకుని పూజ

మం : ఓం గణానాంత్వ గణపతిగ్ హవామహే కవింకవీనాముపమశ్రస్తవం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి సీస్దసాదనమ్

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి,ఆవాహయామి,నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. శ్రీ మహాగణాధిపతి మీద అక్షతలు, గంధం పువ్వులు వేయవలెను .

ఓం సుముఖాయ నమః,ఏకదంతాయ నమః,కపిలాయ నమః,గజకర్ణికాయ నమః,లంబోదరాయ నమః,వికటాయ నమః,విఘ్నరాజాయ నమః,గణాదిపాయ నమః,ధూమకేతవే నమః,గణాధ్యక్షాయ నమః,ఫాలచంద్రాయ నమః,గజాననాయ నమః,వక్రతుండాయనమః,శూర్పకర్ణాయ నమః, హేరంబాయ నమః,స్కందపూర్వజాయ నమః,ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః,మహాగణాదిపతియే నమః

నానావిధ పరిమళ పత్ర పుష్పపూజాంసమ్ప్రయామి.

మహాగణాదిపత్యేనమః ధూపమాఘ్రాపయామి.

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం నివేదయామి.
శ్రీ మహాగణాధిపతి బెల్లము గానీ పండ్లు ప్రసాదముగ నివేదించాలి. కర్పూర నీరాజనం దర్శయామి. (కర్పూరమును వెలిగించి చూపవలెను).

## దుర్గాదేవీ పూజా విధానం

దేవీ నవరాత్రులు ప్రారంభమవుతున్నాయి. రాక్షసుడు మహిషాసురుడిని కాళికా దేవీ సంహరించినందుకు గుర్తుగా మనం ఈ నవరాత్రి వేడుకలు జరుపుకుంటాం. మరి అమ్మవారి పూజకు

అన్నీ సిద్ధం చేసుకోవాలిగా. దుర్గాదేవీ పూజను ఏ విధంగా చేయాలో తెలుసుకుందాం.

**ప్రాణ ప్రతిష్ట**

అమ్మవారి విగ్రహాన్ని పువ్వులతో అలంకరించి, పళ్లు, ఫలాలను సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి. తర్వాత ప్రాణప్రతిష్ఠ చేసేందుకు పువ్వులు, అక్షింతలను పట్టుకుని అమ్మవారి పాదాలను పట్టుకుని కింది మంత్రములను పఠించాలి.

మం ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునఃప్రాణ మిహ నో ధేహి భోగమ్
జ్యోక్పశ్యేషు సూర్యముచ్చరంత మనుమతే మృడయా న స్స్వస్తి
అమృతంవై ప్రాణా అమృతమాపః
ప్రాణానేన యథాస్థాన ముపహ్వాయతే
ఓం అం హ్రీం క్రీం హంస స్సోహం
స్వామిని శ్రీ జగన్నాథే యావత్పూజావసానకం
తావత్త్వం ప్రీతిభావేన యంత్రేస్మిన్ సన్నిధింకురు
రక్తాంభోదిస్థపోతోల్లస దరుణసరోజాధిరూఢా కరాబ్జైః
పాశం కోదండ మిక్షూద్భవ మణిగుణ మప్యంకుశం పంచబాణాన్
భిభ్రామా సృక్కపాలం త్రిణయనవిలసత్ పీనవక్షోరుహాఢ్యా
దేవీబాలార్కవర్ణా భవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః
సాంగాం సాయుధాం సవాహనాం సశక్తిం పతిపుత్ర పరివార సమేతాం శ్రీమహాకాళీ
శ్రీ మహాలక్ష్మి శ్రీ మహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవీ అవాహితాభవ
స్థాపితాభవ సుప్రసన్నాభవ వరదాభవ స్థిరాసనం కురు ప్రసీద ప్రసీద

**ధ్యానం**

లక్ష్మీ ప్రదాన సమయే నవవిద్రుమాభాం
విద్యాప్రదాన సమయే శరదిందుశుభ్రాం
విద్వేషి వర్గవిజయేతు తమాలనీలాం
దేవీం త్రిలోకజననీం శరణం ప్రపద్యే
ఖడ్గం చక్రగదేషు చాపపరిఘాన్ శూలం భుశుండిం శిరః
శంఖం సందధతీంకరైః త్రిణయనాం సర్వాంగభూషాభృతాం
యాదేవీ మధుకైటభ ప్రశమనీ యామాహిషోన్మూలినీ

యాధూమ్రేక్షణ చండముండ దమనీ యారక్తబీజాశినీ
యాశుంభాది నిశుంభ దైత్యశమనీ యా సిద్ధలక్ష్మీఃవరా
తాంత్వాం చంద్ర కళావతంస మకుటాం చారుస్మితాం భావయే
శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మి శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః

అక్షతలు, పుష్పములను దేవి పాదాల వద్ధ ఉంచవలెను.

**ఆసనం**

ఈ క్రింది మంత్రమును జపిస్తూ కొద్దిగా దేవిపై అక్షింతలు చల్లవలెను.
తాంమ ఆవాహ జాతదేవోలక్ష్మీ మనపగామినీం
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వరి పురుషానహం
దుర్గాదేవీ సమాగచ్ఛ సాన్నిధ్య మిహకల్పయ
బలిపూజాం గృహాణత్వమష్టాభిః శక్తిభస్సహ

తర్వాత దేవి పాదములపై దేవి పాదము వద్ధ పుష్పముతో నీటిని చల్లవలెను.

**ఆచమనీయం**

ఈ క్రింది మంత్రము చెబుతూ గ్లాసులోని నీటిని పుష్పముతో కొద్దిగా దేవిపై చల్లవలెను
తాం పద్మినీంశరణమహం ప్రపద్యే లక్ష్మీర్మేనశ్యతాం త్వాం వృణే
శరణాగతదీనార్త పరిత్రాణ పరాయణే
సర్వస్యార్తి హరేదేవీ నారాయణి నమోస్తుతే

**పంచామృతాభిషేకం**

క్షీరం (పాలు)
ఆప్యాయస్వ సమేతుతే విశ్వతస్సోమ వృషియం
భవావాజస్య సంగధే

దధి (పెరుగు)
దధిక్రావుణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగంషి తారిషిత్

ఆజ్యం (నెయ్యి)
శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పువా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః

మధు (తేనె)
మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సింధవః
మాధ్వీర్నస్సన్త్వో షధీః

చక్కెర (పంచదార)
స్వాదుః పవస్య దివ్యాయజన్మనే స్వాదురింద్రాయ సుహవీతునామ్నే
స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్

ఫలోదకం (కొబ్బరి నీరు)
యాఃఫలినీర్యా ఫలా పుష్పా యాశ్చ పుష్పిణీః
బృహస్పచి ప్రసూతాస్తానో ముంచన్త్వగ్ హనః

శుద్ధోదకం (మంచినీరు) స్నానం
చివరగా అమ్మవారికి మంచినీటిలో స్నానం చేయించి పట్టు వస్త్రాలు సమర్పించుకోవాలి. తర్వాత పత్తితో చేసిన ఉపవీతం సమర్పించుకోవాలి. తర్వాత ఈ క్రింది మంత్రం చదువుతూ గంధం వేయవలెను

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః గంధాం ధారయామి

**సుగంధ ద్రవ్యాణి**
ఓం అహిరివ భోగైః పర్యేతి బాహుం
జాయా హేతిం పరిబాధమానాః
హస్తేఘ్నో విశ్వావయునాని విద్వాన్
పుమాన్పుమాంసంపరిపాతువిశ్వతః

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః హరిద్రా కుంకుమ కజ్జల కస్తూరి గోరోజనాది సుగంధద్రవ్యాణి సమర్పయామి.

**ఆభరణాణి** (నగలు)

తర్వాత అమ్మవారికి ఈ క్రింది మంత్రం చెబుతూ నగలు సమర్పించుకోవాలి.

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః సర్వభరణాణి సమర్పయామి

**పుష్పాణి (పూలమాలలు)**

ఈ క్రింది మంత్రం చదువుతూ సుగంధ పూలమాలలను అలంకరించాలి.

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి.

**అధాంగ పూజ**

ఓం దుర్గాయై నమః పాదౌ పూజయామి
ఓం గిరిజాయై నమః గుల్ఫౌ పూజయామి
ఓం అపర్ణాయై నమః జానునీ పూజయామి
ఓం హరిప్రియాయై నమః ఊరూ పూజయామి
ఓం పార్వత్యై నమః కటిం పూజయామి
ఓం ఆర్యాయై నమః నాభిం పూజయామి
ఓం జగన్మాత్రే నమః ఉదరం పూజయామి
ఓం మంగళాయై నమః కుక్షిం పూజయామి
ఓం శివాయై నమః హృదయం పూజయామి
ఓం మహేశ్వర్యై నమః కంఠం పూజయామి
ఓం విశ్వవంద్యాయై నమః స్కంధౌ పూజయామి
ఓం కాళ్యై నమః బాహూ పూజయామి
ఓం ఆద్యాయై నమః హస్తౌ పూజయామి

ఓం వరదాయై నమః ముఖం పూజయామి
ఓం సువర్ణ్యై నమః నాసికం పూజయామి
ఓం కమలాక్ష్యై నమః నేత్రే పూజయామి
ఓం అంబికాయై నమః శిరః పూజయామి
ఓం దేవ్యై నమః సర్వాణ్యం పూజయామి

**ధూపం (అగరవత్తులు)**

తర్వాత అమ్మవారికి అగరవత్తులను సమర్పించుకోవాలి.

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః ధూపమాఘ్రాపయామి.

**దీపం**

అమ్మవారి దీపం వెలిగించి క్రింది మంత్రమును చదవాలి.

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః దీపానంతరం
శుద్ధాచమనీయం సమర్పయామి
అని చెబుతూ నీటిని పళ్లెములో విడువలెను

**నైవేద్యం**

తర్వాత నైవేద్యం సమర్పించి, తాంబూలాలను ఇవ్వాలి.

**కర్పూరనీరాజనం**

ఈ క్రింది మంత్రమును జపిస్తూ హారతి ఇవ్వవలెను.

సంతత శ్రీరస్తు, సమస్త మంగళాని భవంతు, నిత్యశ్రీరస్తు, నిత్యమంగళాని భవంతు
శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః
కర్పూర నీరాజనం సమర్పయామి.

**మంత్రపుష్పమ్**

చేతిలో అక్షింతలు, పువ్వులను ఉంచుకుని మంత్రపుష్పమ్ చెప్పవలెను. ఇక్కడ పెద్ద

మంత్రపుష్పమ్ లేదా చిన్న మంత్రపుష్పమ్ చెప్పవలెను లేదా శ్రీ సూక్త ఫలమును పఠించవలెను.

తర్వాత ఆత్మప్రదక్షిణ నమస్కారం చేయవలెను. అనంతరం తీర్థం పుచ్చుకుంటూ ఈ మంత్రాలను జపించవలెను.

మం అకాలమృత్యుహరణం, సర్వవ్యాధి నివారణం, సమస్తపాపక్షయకరం
శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గాపరాదేవీ పాదోదకం పావనం శుభమ్

**ఉద్వాసన**

ఈ క్రింది మంత్రము జపించుచూ ఉద్వాసన పలుకవలెను
మం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్
తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః

శ్రీమహాకాళీ శ్రీమహాలక్ష్మీ శ్రీమహాసరస్వతీ స్వరూపిణీ శ్రీదుర్గా పరాదేవ్యై నమః యథాస్థాన ముద్వాసయామి.

**శ్రీ దుర్గా  దేవి ఆవాహన పూజ**

శ్రీ దుర్గా  దేవియే నమః ధ్యాయామి,ఆవాహయామి,నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి.

శ్రీ దుర్గా  దేవి యే నమః పాదయోః పాద్యం సమర్పయామి  (నీళ్ళు చల్లవలెను)

శ్రీ దుర్గా   దేవి యే నమః హస్తయోః ఆర్ఘ్యం సమర్పయామి  (నీళ్ళు చల్లవలెను)

శ్రీ దుర్గా   దేవి యే నమః ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి

శ్రీ దుర్గా   దేవి యే నమః శుద్ధోదకస్నానం సమర్పయామి (నీళ్ళు చల్లవలెను)

శ్రీ దుర్గా  దేవియే నమః వస్త్రయుగ్మం సమర్పయామి  (అక్షతలు చల్లవలెను)

శ్రీ దుర్గా   దేవి యే నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి  (గంధం చల్లవలెను)

శ్రీ దుర్గా  దేవియే నమః అక్షతాన్ సమర్పయామి  (అక్షతలు చల్లవలెను)

**అధాంగ పూజ**

ఓం దుర్గాయై నమః పాదౌ పూజయామి
ఓం గిరిజాయై నమః గుల్ఫౌ పూజయామి
ఓం అపర్ణాయై నమః జానునీ పూజయామి
ఓం హరిప్రియాయై నమః ఊరూ పూజయామి
ఓం పార్వత్యై నమః కటిం పూజయామి
ఓం ఆర్యాయై నమః నాభిం పూజయామి
ఓం జగన్మాత్రే నమః ఉదరం పూజయామి
ఓం మంగళాయై నమః కుక్షిం పూజయామి
ఓం శివాయై నమః హృదయం పూజయామి
ఓం మహేశ్వర్యై నమః కంఠం పూజయామి
ఓం విశ్వవంద్యాయై నమః స్కంధౌ పూజయామి
ఓం కాళ్యై నమః బాహూ పూజయామి
ఓం ఆద్యాయై నమః హస్తౌ పూజయామి
ఓం వరదాయై నమః ముఖం పూజయామి
ఓం సువర్ణ్యై నమః నాసికం పూజయామి
ఓం కమలాక్ష్యై నమః నేత్రే పూజయామి
ఓం అంబికాయై నమః శిరః పూజయామి
ఓం దేవ్యై నమః సర్వాణ్యం పూజయామి

**శ్రీ దుర్గాష్టోత్తర శతనామ పూజ**

అక్షతలు ,పుష్పములు పూజ చెయ్యండి

ఓం దుర్గాయై నమః:
ఓం శివాయై నమః:
ఓం  మహాలక్ష్మ్యై నమః:

ఓం మహా గౌర్యై నమ:
ఓం  చండికాయై నమ:

ఓం సర్వజ్ఞాయై నమ:
ఓం  సర్వలోకేశ్యై నమ:
ఓం  సర్వ కర్మ ఫల ప్రదాయై నమ:
ఓం  సర్వ తీర్ధమయాయై నమ:
ఓం  పుణ్యాయైనమ:

ఓం  దేవయోనయే నమ:
ఓం అయోనిజాయై నమ:
ఓం భూమిజాయై నమ:
ఓం నిర్గుణాయై నమ:
ఓం ఆధార శక్త్యై నమ:

ఓం  అనీశ్వర్యై నమ:
ఓం నిర్గుణాయై నమ:
ఓం  నిరహంకారాయై నమ:
ఓం సర్వ గర్వ విమర్దిన్యై నమ:
ఓం సర్వలోక ప్రియాయై నమ:

ఓం  వాణ్యై నమ:
ఓం సర్వ విద్యాధిదేవతాయై నమ:
ఓం పార్వత్యై నమ:
ఓం దేవమాత్రే నమ:
ఓం  వనీశ్యై నమ:

ఓం వింధ్య వాసిన్యై నమ:
ఓం తేజోవత్యై నమ:
ఓం మాహా మాత్రే నమ:

ఓం కోటి సూర్య సమ ప్రభాయై నమ:
ఓం దేవతాయై నమ:

ఓం వహ్ని రూపాయై నమ:
ఓం సతేజసే నమ:
ఓం వర్ణ రూపిణ్యై నమ:
ఓం గణాశ్రయాయై నమ:
ఓం గుణమద్యాయై నమ:

ఓం గుణ త్రయ వివర్జితాయై నమ:
ఓం కర్మజ్ఞాన ప్రదాయై నమ:
ఓం కాంతాయై నమ:
ఓం సర్వ సంహార కారిణ్యై నమ:
ఓం ధర్మజ్ఞానాయై నమ:

ఓం ధర్మ నిష్ఠాయై నమ:
ఓం సర్వ కర్మ వివర్జితాయై నమ:
ఓం కామాక్ష్యై నమ:
ఓం కామ సంహత్ర్యై నమ:
ఓం కామ క్రోధ వివర్జితాయై నమ:

ఓం శాంకర్యై నమ:
ఓం శాంభవ్యై నమ:
ఓం శాంతాయై నమ:
ఓం చంద్ర సూర్య లోచనాయై నమ:
ఓం సుజయాయై నమ:

ఓం జయాయై నమ:
ఓం భూమిష్ఠాయై నమ:
ఓం జాహ్నవ్యై నమ:

ఓం జన పూజితాయై నమ:
ఓం శాస్త్రర్ర్రాయై నమ:

ఓం శాస్త్ర మయాయై నమ:
ఓం నిత్యాయై నమ:
ఓం శుభాయై నమ:
ఓం శుభ ప్రధాయై
ఓం చంద్రార్ధ మస్తకాయై నమ:

ఓం భారత్యై నమ:
ఓం భ్రామర్యై నమ:
ఓం కల్పాయై నమ:
ఓం కరాళ్యై నమ:
ఓం కృష్ణ పింగళాయై నమ:

ఓం బ్రాహ్మే నమ:
ఓం నారాయణ్యై నమ:
ఓం రౌద్ర్యై నమ:
ఓం చంద్రామృత పరివృతాయై నమ:
ఓం జేష్ఠాయై నమ:

ఓం ఇందిరాయై నమ:
ఓం మహా మాయాయై నమ:
ఓం జగత్సృష్ఠాధి కారిణ్యై నమ:
ఓం బ్రహ్మాండ కోటి సంస్థానాయై నమ:
ఓం కామిన్యై నమ:

ఓం కమలాయై నమ:
ఓం కాత్యాయన్యై నమ:
ఓం కలాతీతాయై నమ:

ఓం కాల సంహార కారిణ్యై నమ:

ఓం యోగ నిష్ఠాయై నమ:

ఓం యోగి గమ్యాయై నమ:

ఓం తపస్విన్యై నమ:

ఓం జ్ఞాన రూపాయై నమ:

ఓం నిరాకారాయై నమ:

ఓం భక్తాభీష్ఠ ఫల ప్రదాయై నమ:

ఓం భూతాత్మికాయై నమ:

ఓం భూత మాత్రే నమ:

ఓం భూతేశాయై నమ:

ఓం భూత ధారిణ్యై నమ:

ఓం స్వదానారీ మద్యగతాయై నమ:

ఓం షడాధారాది వర్ధిన్యై నమ:

ఓం మోహితాయై నమ:

ఓం శుభ్రాయై నమ:

ఓం సూక్ష్మాయై నమ:

ఓం మాత్రాయై నమ:

ఓం నిరాలసాయై నమ:

ఓం నిమగ్నాయై నమ:

ఓం నీల సంకాశాయై నమ:

ఓం నిత్యానందాయై నమ:

ఓం హరాయై నమ:

ఓం పరాయై నమ:

ఓం సర్వ జ్ఞాన ప్రదాయై నమ:

ఓం ఆనందాయై నమ:

ఓం సత్యాయై నమ:
ఓం దుర్లభ రూపిణ్యై నమ:

ఓం సరస్వత్యై నమ:
ఓం సర్వ గతాయై నమ:
ఓం సర్వాభీష్ఠ ప్రదాయిన్యై నమ:

**విజయ దశమి ప్రత్యేక పూజ**

**ఆశ్వయుజ శుద్ధ దశమి (విజయదశమి) శ్రీ రాజరాజేశ్వరి దేవి**

**విజయ దశమి శ్రీ రాజరాజేశ్వరి అష్టోత్తర శతనామావళి**

ఓం త్రిపురాయై నమః
ఓం షోడశ్యై నమః
ఓం మాత్రే నమః
ఓం త్ర్యక్షరాయై నమః
ఓం త్రయ్యై నమః
ఓం సుందర్యై నమః
సుముఖ్యై నమః
ఓం సేవ్యాయై నమః
ఓం సామవేదపారాయణాయై నమః
ఓం శారదాయై నమః
ఓం శబ్దనిలయాయై నమః
ఓం సాగరాయై నమః
ఓం సరిదంబరాయై నమః
ఓం సరితాంవరాయై నమః
ఓం శుద్ధాయై నమః
ఓం శుద్ధతనవే నమః
ఓం సాధ్వ్యై నమః
ఓం శివద్యానపరాయణాయై నమః

ఓం స్వామిన్యై నమః

ఓం శంభువనితాయై నమః

ఓం శాంభవ్యై నమః

ఓం సరస్వత్యై నమః

ఓం సముద్రమథిన్యై నమః

ఓం శీఘ్రగామిన్యై నమః

ఓం శీఘ్రసిద్ధిదాయై నమః

ఓం సాధుసేవ్యాయై నమః

ఓం సాధుగమ్యాయై నమః

ఓం సాధుసంతుష్టమానసాయై నమః

ఓం ఖట్వాంగధారిణ్యై నమః

ఓం ఖర్వాయై నమః

ఓం ఖడ్గఖర్వరధారిణ్యై నమః

ఓం షడ్వర్గభావరహితాయై నమః

ఓం షడ్వర్గచారికాయై నమః

ఓం షడ్వర్గాయై నమః

ఓం షడంగాయై నమః

ఓం షోడాయై నమః

ఓం షోడశవార్షిక్యై నమః

ఓం ప్రహతురూపాయై నమః

ఓం క్రతుమత్యై నమః

ఓం ఋభుక్షాకతుమండితాయై నమః

ఓం కవర్గాదిపవర్గాంతాయై నమః

ఓం అంతఃస్థాయై నమః

ఓం అంతరూపిణ్యై నమః

ఓం అకారాయై నమః

ఓం ఆకారరహితాయై నమః

ఓం కాల్మృత్యుజరాపహాయై నమః

ఓం తన్వ్యై నమః

ఓం తత్త్వేశ్వర్యై నమః

ఓం తారాయై నమః

ఓం త్రివర్గాయై నమః

ఓం జ్ఞానరూపిణ్యై నమః

ఓం కాళ్యై నమః

ఓం కరాళ్యై నమః

ఓం కామేశ్యై నమః

ఓం ఛాయాయై నమః

ఓం సంజ్ఞాయై నమః

ఓం అరుంధత్యై నమః

ఓం నిర్వికల్పాయై నమః

ఓం మహావేగాయై నమః

ఓం మహొత్సాహాయై నమః

ఓం మహోదర్యై నమః

ఓం మేఘాయై నమః

ఓం బలకాయై నమః

ఓం విమలాయై నమః

ఓం విమలజ్ఞానదాయిన్యై నమః

ఓం గౌర్యై నమః

ఓం వసుంధరాయై నమః

ఓం గోప్ర్యై నమః

ఓం గవాంపతినివేషితాయై నమః

ఓం భగాంగాయై నమః

ఓం భగరూపాయై నమః

ఓం భక్తిభావపరాయణాయై నమః

ఓం ఛిన్నమస్తాయై నమః

ఓం ఓం మహాధూమాయై నమః

ఓం ధూమ్రవిభూషణాయై నమః

ఓం ధర్మకర్మాదిరహితాయై నమః

ఓం ధర్మకర్మపరాయణాయై నమః
ఓం సీతాయై నమః
ఓం మాతంగిన్యై నమః
ఓం మేధాయై నమః
ఓం మధుదైత్యవినాశిన్యై నమః
ఓం భైరవ్యై నమః
ఓం భువనాయై నమః
ఓం మాత్రే నమః
ఓం అభయదాయై నమః
ఓం భవసుందర్యై నమః
ఓం భావుకాయై నమః
ఓం బగళాయై నమః
ఓం కృత్యాయై నమః
ఓం బాలాయై నమః
ఓం త్రిపురసుందర్యై నమః
ఓం రోహిణ్యై నమః
ఓం రేవత్యై నమః
ఓం రమ్యాయై నమః
ఓం రంభాయై నమః
ఓం రావణవందితాయై నమః
ఓం శతయజ్ఞమయాయై నమః
ఓం సత్త్వాయై నమః
ఓం శక్రస్తుతవరప్రదాయై నమః
ఓం శతచంద్రాననాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం సహస్రాదిత్యసన్నిభాయై నమః
ఓం సోమసూర్యాగ్నినయనాయై నమః
ఓం వ్యాఘ్రచర్మాంబరావృతాయై నమః
ఓం అర్ధేందుధారిణ్యై నమః

ఓం మత్తాయై నమః
ఓం మదిరాయై నమః
ఓం మదిరేక్షణాయై నమః

## నైవేద్యము

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి శ్రీ దుర్గా  దేవి యే నమః (ప్రసాదం నివేదయామి).

ఓం ప్రాణాయస్వాహా, ఓమ్ అపానాయస్వాహా, ఓంవ్యానాయ స్వాహా ఓమ్ ఉదానాయ స్వాహా ఓం సమానాయ స్వాహా మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. (నీరు వదలాలి.)

తాంబూలం సమర్పయామి నీరాజనం దర్శయామి. (తాంబూలము నిచ్చి కర్పూరమును వెలిగించి చూపవలెను)

శ్రీ దుర్గా  దేవి యే నమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

అనయా మయా కృత యధాశక్తి పూజాయచ శ్రీ దుర్గా దేవి సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు
(అనుకొని నమస్కరించుకొనిదేవుని వద్దగల అక్షతలు ,పుష్పములు శిరస్సున ధరించవలసినది.)

## శ్రీ దుర్గా  దేవి పూజ సమాప్తం.

శ్రీ దుర్గా దేవి మీ భక్తి శ్రద్ధలకు ప్రసన్నురాలు అయినది అని నమ్మండి .  ఈ సంవత్సర కాలం మనో ధైర్యముతో మీ కార్యకలాపాలు కొనసాగించండి. మనము చేసే పనులు మనము చెయ్యాలి . మనమే చెయ్యాలి. మిగిలిన వారి సహకారం కావాలి. దేవ, దేవీ, దేవతల సహకారము కోరడము మన ధర్మం . వారు అన్ని వేళల మనకు రక్షణ, సహాయము చేస్తున్నారు అని మన అనుభవం . ప్రతినిత్యం భగవంతుని ప్రార్ధనతో మనము దినము ప్రారంభిస్తున్నాం. జీవితమూ సుఖముగా సాగుచున్నది.

సర్వే జనో  సుఖినో భవంతు .

మన గ్రామ , పట్టణ, రాష్ట మరియు దేశ ప్రజలు , పశువులు కూడ సుఖ జీవితమ పొందాలి. భగవంతుడు అనుగ్రహించాలి .

## దసరా నైవేద్యములు

నైవేద్యములు ఇవే పెట్టాలి అని నియమము ఏమీ లేదు కానీ ఒక పద్ధతిగా ఈ నైవేద్యములు పెట్టచ్చు.

పాడ్యమి రోజు శ్రీ దుర్గాదేవి - చలిమిడి, వడపప్పు, పాయసం

2. విదియ రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి . తీయటి బూంది, శనగలు

3. తదియ రోజు శ్రీ గాయత్రీ దేవి . రవ్వకేసరి, పులిహోర

4. చవితి రోజు శ్రీ అన్నపూర్ణాదేవి . పొంగలి

5. పంచమి రోజు శ్రీ లలితా దేవి . పులిహోర పెసరబూరెలు

6. షష్టి రోజున శ్రీ మహాలక్ష్మి దేవి . బెల్లం లేదా పంచధార తో చేసిన క్షీరాన్నం

7. సప్తమి రోజు శ్రీ సరస్వతి దేవి (మూలా నక్షత్రం రోజున) అటుకులు, కొబ్బరి, శనగపప్పు, బెల్లం

8. అష్టమి రోజు శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి) గారెలు, నిమ్మరసం కలిపిన అల్లం ముక్కలు

9. నవమి రోజు శ్రీ మహిషాసురమర్దిని (మహర్నవమి) చక్రపొంగలి

10. దశమి రోజు శ్రీ రాజరాజేశ్వరీదేవి (విజయ దశమి-దసరా) పులిహోర, గారెలు

## దసరా మహోత్సవములు నవరాత్రి అలంకారములు

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి శ్రీ స్వర్ణకవచ దుర్గాదుర్గాదేవి

ఆశ్వయుజ శుద్ధ విదియ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి

ఆశ్వయుజ శుద్ధ తదియ శ్రీ గాయత్రి దేవి - శ్రీ గాయత్రి అష్టోత్తర శతనామావళి

ఆశ్వయుజ శుద్ధ చవితి శ్రీ అన్నపూర్ణా దేవి

ఆశ్వయుజ శుద్ధ పంచమి శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి

ఆశ్వయుజ శుద్ధ షష్ఠి శ్రీ మహాలక్ష్మిదేవి

ఆశ్వయుజ శుద్ధ సప్తమి శ్రీ సరస్వతీ దేవి(మూలానక్షత్రం)

ఆశ్వయుజ శుద్ధ అష్టమి శ్రీ దుర్గా దేవి

ఆశ్వయుజ శుద్ధ నవమి( మహర్నవమి) శ్రీ మహిషాసురమర్దినీ దేవి

ఆశ్వయుజ శుద్ధ దశమి (విజయదశమి) శ్రీ రాజరాజేశ్వరి దేవి

**తిథి నక్షత్రములను బట్టి అలంకారములు మారవచ్చును.**

తదుపరి ఏ రోజు ఏ దేవి అలంకారిన్ని, అవతారాన్ని పూజిస్తారో ఆరోజు ఆ దేవి అష్టోత్తరము చదువవలెను